

సీఎం రేవంత్‌రెడ్డితో దొడ్డిపల్లి గ్రామస్తులు

## గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

- సీఎంను కలిసిన దొడ్డిపల్లి గ్రామస్తులు

నవాబ్‌పేట, మార్చి 24 : మండలంలోని దొడ్డిపల్లికి చెందిన గ్రామస్తులు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. రుద్రారం నుంచి దొడ్డిపల్లి మీదుగా కారూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో అనంతయ్య, నర్సింహారెడ్డి, రాములు, తిరుపతిరెడ్డి, ఖలీల్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలి

- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 24 : ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఆదివారం స్థానిక షాలీమార్ ఫంక్షన్‌హాల్‌లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఓవైసీతోపాటు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓవైసీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపదీక్షలను ఎంతో నిష్టతో ఆచరించాలని సూచించారు. తమ ఆర్థిక సంపాదనలో కొంత మేర పేదలకు ఖర్చు చేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ దైవచింతనలో గడపాలని, ఐదుపూటలా నమాజ్, ఖురాన్ పఠించాలని సూచించారు. నిరుపేదలకు తమ వంతు సహాయం చేయాలని, సామాజిక సేవలో పాలుపంచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌హాదీ, కార్యదర్శి జాకీర్ అడ్వకేట్, కన్వీనర్ జాబేర్‌బిన్‌సయీద్, పట్టణ యువత అధ్యక్షుడు సాదతుల్లా హుస్సేనీ, నాయకులు జహీర్‌అక్తర్, సంజీవ్ ముదిరాజ్, సిరాజ్‌ఖాద్రీ, ఎన్‌పీ వెంకటేశ్, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే యెన్నం

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నారాయణపేట టౌన్, మార్చి 24 : రైతుల రుణమాఫీ అంశం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కార్యక్రమాలు నిర్వహించాలని బీకేఎస్ రాష్ట్ర నాయకుడు వెంకోబా అన్నారు. ఆదివారం ఊట్కూర్ మండలంలోని పెద్దజట్రంలో బీకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు డబ్బులు చాలా మంది రైతుల ఖాతాల్లో జమకాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే ప్రస్తుతం నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, సర్కారు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చాలా చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్‌లు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారమున్నదని, స్విచ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం బీకేఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా అంజప్ప, కార్యదర్శిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కొండప్ప, నాగప్ప, సహాయ కార్యదర్శులుగా బాలరాజు, ఆశప్ప, ఉషనప్ప, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలప్ప, సహాయ కార్యదర్శి ప్రభుమిస్కిన్, పట్టణ అధ్యక్షుడు వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

**హెచ్చరిక**

నా క్లైంటు టి.కె.రఘురాజు తండ్రి కీ॥శే॥ దివాకర్, తాటికొండ నివాసము, భూత్పూర్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా అనువారు ఇచ్చిన సమాచారము ప్రకారము, యావన్మందికి తెలియచేయునది ఏమనగా, తాటికొండ గ్రామ శివారు పొలము విస్తీర్ణము ఎ.03-00గుం॥, సర్వే నెం.532, సదరు పొలము నా క్లైంటుకు వారసత్వముగా సంక్రమించినది. ఇట్టి పొలమును ఆక్రమించదలచి తప్పుడు దస్తావేజులు సృష్టించి హరిత తండ్రి రాజయ్య అనువారు అమ్ముటకై ప్రయత్నించుచుండగా గమనించిన నా క్లైంటు, గౌరవ ఆర్.డి.ఓ., మహబూబ్‌నగర్ గారి దగ్గర అప్పీలు వేసి సృష్టించిన దస్తావేజులు రద్దు చేయించినారు. ఇట్టి విషయమును దాచిపెట్టి కొత్తగా వచ్చిన తహశీల్దార్ భూత్పూర్ మండలము గారి నుండి దస్తావేజులు పొందినారు. అట్టి విషయము గమనించిన నా క్లైంటు గౌరవ జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ గారి అనుమతితో సదరు దస్తావేజులు అమలును నిషేదించినారు. ఇట్టి విషయమును దాచిపెట్టి హరిత అను వ్యక్తి సదరు పొలమును అమ్ముటకు ప్రయత్నించుచున్నట్లుగా తెలియవచ్చినది. ఇది పూర్తిగా చట్ట విరుద్ధము, సదరు హరిత అనువారికి పొలమును అమ్ముటకు ఏలాంటి అధికారము లేదు. అతిక్రమించిన వారికి ఏలాంటి హక్కులు సంక్రమించవు సరికద క్లైంటు తదుపరి తీసుకునే చట్టపరమైన చర్యలకు పూర్తి బాధ్యులు అగుదురు. అని ఈ ప్రకటన ద్వారా హెచ్చరించుచున్నాము.

తేది: 24-03-2024
స్థలము: మహబూబ్‌నగర్

**నీలినర్సప్ప, న్యాయవాది**
పరిమళగిరి, న్యూప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్

### అంబేద్కర్ విగ్రహం వద్ద అభివృద్ధి చేయాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 24 : జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి అన్ని కుల సంఘాలు మద్దతునిస్తున్నట్లు దండోరా నాయకులు నర్సిములు, రాయికంటి రాందాస్, మల్లెపోగు శ్రీనివాస్‌తోపాటు పలువురు నాయకులు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన కుల, ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. విగ్రహం చుట్టూ ఇనుప చువ్వలను తొలగించి ప్రహరీ నిర్మించాలని అభిప్రాయపడ్డారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. సమావేశంలో సామేల్, కృష్ణ, గోపాల్, సురేశ్, బాలరాజు, నర్సింహ, బాలరాజు, యాదయ్య పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**
★ I, **KHAJA MAINODDIN,** S/o **GUL MOHAMMED,** R/o: 5-80, Subash Nagar, Kalwakurty, Nagarkurool - 509324, Changed My Name as **MOHAMMED KHAJA MOINUDDIN**
NT-MBNR

**CHANGE OF NAME**
★ I, **KHAJA MYNADDIN,** S/o: **GUL MOHAMMED,** R/o: 5-80, Subash Nagar, Kalwakurty, Nagarkurool - 509324, Changed My Name as **MOHAMMED KHAJA MOINUDDIN**
NT-MBNR

**CHANGE OF NAME**
★ I, **MD KHAJA MYNADDIN,** S/o: **GUL MOHAMMED,** R/o: 5-80, Subash Nagar, Kalwakurty, Nagarkurool - 509324, Changed My Name as **MOHAMMED KHAJA MOINUDDIN**
NT-MBNR

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# మన్యంకొండలో ప్రత్యేక పూజలు



శేషవాహనసేవ నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త మధుసూదన్, అర్చకులు



పట్టుచీర, సారె సమర్పిస్తున్న పద్మశాలీ సంఘ మహిళలు

పాలమూరు, మార్చి 24 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, అలువేలు అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. సాయంత్రం అమ్మవారికి శేషవాహన సేవ మంగళవాయిద్యాల మధ్య వేద పండితులతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

### పట్టుచీర, సారె సమర్పణ..

పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మన్యంకొండ అలువేలు అమ్మవారికి ఆదివారం కల్యాణం సందర్భంగా పట్టుచీర, సారె, ఒడి బియ్యం అందించారు. జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ నుంచి అశోక్‌టాకీస్ చౌరస్తా వరకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అనంత రాములు, శంకర్, ప్రతాప్, వెంకటేశ్, భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లు వేగవంతం

- పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలి
- మున్సిపల్ కమిషనర్ సునీత



నారాయణపేట మున్సిపల్ కార్యాలయం

నారాయణపేట టౌన్, మార్చి 24 : పేట మున్సిపాలిటీలో అధికారులు ఆస్తిపన్ను వసూళ్లను వేగవంతం చేశారు. ఈనెలాఖరులోగా లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పలుమార్లు కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఆస్తిపన్ను వసూలుపై సమీక్ష నిర్వహించి సూచనలు, సలహాలు చేశారు. పన్ను వసూలు కోసం మున్సిపల్ అధికారులు ప్రత్యేక బృందాల ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. పేట మున్సిపాలిటీలో గృహ, వాణిజ్య సముదాయాలు మొత్తం 9,063 ఉన్నాయి. ఒక్కో బృందంలో నలుగురు చొప్పున మున్సిపల్ సిబ్బందితో మొత్తం ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ.319.18 లక్షలు పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఇప్పటి వరకు రూ. 252.28 లక్షలు వసూలు చేశారు. ఇంకా రూ.66.91లక్షలను వసూలు చేయాల్సి ఉన్నది. మొత్తం 79.04 శాతం ఆస్తి పన్ను వసూలు చేశారు. మార్చి 31లోపు వందశాతం వసూలు చేసే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

### సిబ్బందికి సహకరించాలి..



ఆస్తిపన్ను వసూలుకు వచ్చే మున్సిపల్ అధికారులకు ప్రజలు సహకరించాలి. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి. ఈనెలాఖరులోగా వందశాతం పన్ను వసూలు చేసేలా కృషి చేస్తున్నాం.

- సునీత, మున్సిపల్ కమిషనర్, నారాయణపేట

## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించాలి

- నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, మార్చి 24 : హోలీ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హోలీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించాన్నారు. ప్రధాన చౌరస్తాల్లో పోలీసు బందోబస్తు, పెట్రోలింగ్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తామన్నారు. రసాయన రంగులు వాడకుండా సురక్షితమైన రంగులు చల్లుకోవాలన్నారు. చెరువులు, లోతట్టు ప్రాంతాల్లో స్నానం చే సే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. యువత వాహనాలు నడిపే సమయంలో అతివేగం, ర్యాష్, ట్రిపుల్ డ్రైవింగ్ చేయ రాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, లేదంటే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

### నిబంధనలు పాటించాలి

మక్తల్ టౌన్, మార్చి 24 : వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని సీఐ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మక్తల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హోలీ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

ద్విచక్ర వాహనదారులు ర్యాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

నవాబ్‌పేట, మార్చి 24 : మండలంలోని పల్లెగడ్డ ఆది బసవేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది హోలీ పండుగ సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఈఏడాది కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జంగయ్య, ప్రతాప్, నారాయణ, శ్రీను, పురుషోత్తం, సత్యయ్య, రాములు, పాండు తదితరులు పాల్గొన్నారు.

### పేదింటి ఆడపిల్ల పెండ్లికి ఆర్థిక సాయం

భూత్పూర్, మార్చి 24 : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు వసూరాంతండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ కూతురు వివాహానికి ఆదివారం కౌన్సిలర్ బాలకోటీ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్‌నాయక్, దేవేందర్‌నాయక్, లక్ష్మణ్, వెంకట్ పాల్గొన్నారు.

# కవిత్వంతో సమాజాన్ని మేల్కొల్పాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

పాలమూరు, మార్చి 24 : కవులు, కళాకారులు సమాజాన్ని మేల్కొల్పాల్సిన అవసరమున్నదని మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదయ్య అధ్యక్షతన అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని సీనియర్ సిటీజన్ ఫోరం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలమూరు జిల్లా కవులు, పండితులు, రచయితలు, కళాకారులకు ప్రసిద్ధిగాంచిందన్నారు. కష్టజీవులు, సామాన్యుల నిజమైన గొంతుక కవిత్వమని తెలంగాణ సాహితీ సలహాదారు సుభాషిని అభిప్రాయపడ్డారు. ప్రపంచ సాహిత్యాన్ని అధ్యయనం చేసినప్పుడే మరింత ఉత్తమ కవిత్వం వస్తుందని ఆమె అన్నారు. అనంతరం సమ్మేళనంలో జిల్లా కవులు తమ కవితల్ని వినిపించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాపురం జనార్ధన, జిల్లా అధ్యక్షుడు ఖాజామైనొద్దీన్, గౌరవాధ్యక్షుడు సురభి జగపతిరావు, కార్యదర్శి కాళిదాసు, ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్రూం అభివృద్ధి కమిటీ ఎన్నిక

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 24 : మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని దివిటిపల్లి డబుల్‌బెడ్రూం అభివృద్ధి పోరాట వేదిక కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా సురేందర్‌రెడ్డి, మోహన్, గౌరవ అధ్యక్షుడిగా తాటికొండ రాములు, ఉపాధ్యక్షులుగా అంబదాస్, గాలన్న, రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా గోపాల్, ప్రశాంత్, వెంకటేశ్, యాదగిరి, సలహాదారులుగా నల్లవెల్లి కురుమూర్తి, కేశవులు, రామ్మోహన్, కోశాధికారిగా రవిశంకర్ తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాఘవేందర్, విష్ణు, నరేశ్, యాదయ్య, సంజయ్, భానుప్రసాద్, జహంగీర్, నవాబ్‌ఖాన్, శశి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులతో డీఈవో రవీందర్

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాలమూరు, మార్చి 24 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ఆదివారం 2004-06 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తోటి స్నేహితులను కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొన్నారు. నాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో రవీందర్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ అధ్యాపకులు జగపతి రావుశర్మ, లక్ష్మీనారాయణ, స్వర్ణలత, పాపయ్య, శ్రీకాంత్, లియాఖత్‌అలీ, నిస్సార్, గద్వాల విద్యా శాఖ అధికారి సిరాజుద్దీన్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించాలి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 24 : ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆస్తి పన్ను వసూలు డ్రైవ్‌లో భాగంగా ఆదివారం కుమ్మరివాడిలో మున్సిపల్ కమిషన ర్ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీలోగా ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలని ప్రత్యేక బృందాలకు సూచించారు. 2023 వరకు పెండింగ్ బకాయి లు ఉన్న వారి వడ్డీపై 90 శాతం మాఫీ ఉంటుందన్నారు. సెలవు రోజుల్లో కార్యాలయంలో కౌంటర్లు అందుబాటులో ఉంటాయని, వార్డులో ప్రత్యేక బృం దాలు పన్ను వసూలు చేస్తారని తెలిపారు.



ఆస్తి పన్ను డ్రైవ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మక్తల్ టౌన్, మార్చి 24 : మహబూబ్‌నగర్ జిల్లాలోని నవాబుపేట మండలంలో ప్రసిద్ధిగాంచిన ఫత్తేపూర్ మైసమ్మ ఆలయంలో ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు న్యాయవాది వెంకటేశ్ ఉన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత



పూజలు చేస్తున్న భక్తులు

రాజాపూర్, మార్చి 24 : దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని జెడ్పీటీసీ మోహన్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని అంజమ్మతండాలో వేంకటేశ్వరస్వామి తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామికి పంచామృత ఫలోదక అభిషేకం, అలంకరణ, ఉత్సవ మూర్తుల ఊరేగింపు చేపట్టారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు.

## మద్దిగట్ల వెంచర్‌లో ప్లాట్లు కొనొద్దు



వెంచర్‌లో బోర్డును ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శి

భూత్పూర్, మార్చి 24 : మండలంలోని పాతమొల్గర, మద్దిగట్ల గ్రామాల శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా వెలసిన ఇన్‌క్రెడిబుల్ వెంచర్‌లో ప్లాట్లను కొనొద్దని మండల తాసీల్దార్ రాజు తెలిపారు. ఆదివారం ఆయన వెంచర్‌ను పరిశీలించి వెంచర్‌కు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ముడాకు కూడా అనుమతి కోరుతూ దరఖాస్తు చేయలేదని అదేవిధంగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, వెంచర్ వద్ద ప్లాట్లను కొనొద్దని బోర్డు పెట్టాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి పంచాయతీ కార్యదర్శి గోపి బోర్డులను ఏర్పాటు చేశారు.

## సకాలంలో మూల్యాంకనం పూర్తి చేయాలి




మాట్లాడుతున్న ఇంటర్ మాధ్యమిక అధికారి శ్రీధర్‌సుమన్

పాలమూరు, మార్చి 24 : ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యువేషన్ క్యాంప్‌లో మూల్యాంకనాన్ని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ మాధ్యమిక అధికారి శ్రీధర్‌సుమన్ అన్నారు. ఆదివారం బాటనీ, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టుల మూల్యాంకనాన్ని పరిశీలించారు. అనంతరం బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంప్‌ను స్టేట్ ఇంటర్ బోర్డు అధికారి రవూఫ్ ఆదివారం సందర్శించారు. కార్యక్రమంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాళ్లు భగవంతాచారి, ఉమామహేశ్వర్, అధ్యాపకులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఊట్కూర్, మార్చి 24 : రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం మృతిచెందాడు. ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దొడ్డి గోవిందు(48) ఈనెల 19న బైక్‌పై వస్తుండగా, ఊట్కూర్‌లోని శ్రీరాంనగర్‌కు చెందిన సాయినాథ్ వెనుక నుంచి బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గోవిందు తీవ్రంగా గాయపడగా, కుటుంబ సభ్యులు గాంధీ దవాఖానలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## పట్టణంలో చిన్నారుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు

జడ్చర్ల/జడ్చర్ల టౌన్, మార్చి 24 : జడ్చర్లలోని ఎంబీ చర్చి ఆధ్వర్యంలో మట్టల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ చిన్నారులు పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. యేసుక్రీస్తు పునరుత్థానం గురించి కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంఘకాపరి విలియం బూత్, అధ్యక్షుడు ఫిలెమోన్, కార్యదర్శి తిమోతి, సహాయ కోశాధికారి ఇజాక్, సలహాదారులు లాజరస్, లూథర్, సండేస్కూల్ సూపరింటెండెంట్ సౌమ్యాసుశాంత్, నవరత్నకుమారి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.